# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 08 | నవంబర్ | 2023 | పేజీలు:9






# ఎప్పుడో ఒకసారి నేను సీఎం అవుతా

- నల్లగొండ నా ఆశ, శ్వాస, ప్రాణం
- మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలి
- నామినేషన్ సందర్భంగా జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి
- నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన అశేష జనవాహిని
- పార్టీ శ్రేణులు,ప్రజలతో కిక్కిరిసిన నల్లగొండ




**నల్గొండ- నవంబర్ 7 (మనం ప్రతినిధి)** భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజక వర్గాన్ని నా ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనుఅన్నారు.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నాకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించారుఅన్నారు.నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం అన్నారు. మరోసారి గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలి అని, నల్లగొండ అభివృద్దే నా ధ్యేయంఅన్నారు. గత ఎన్నికలలో దత్తత పేరుతో సీఎం కేసీఆర్ నల్లగొండ నియోజక వర్గ ప్రజలను వంచనకు గురిచేశాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి చేయలేదు.మహబూబ్నగర్ నుంచి రామకృష్ణారావు, రంగారెడ్డి నుంచి చెన్నారెడ్డి, ఖమ్మం నుంచి జలగం వెంగళరావు సీఎంలు **మిగతా 2లో...**

# సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**సూర్యాపేట నవంబర్ 07 మనం ప్రతినిధి:** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై గట్ట నిఘా పెంచామని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జి 3 లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాని అధనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా సామాజిక మాధ్యమాలైన ట్విట్టర్, ఫెస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, యూట్యూబ్‌లలో ఎన్నికల నిబంధన ప్రకారం పార్టీలు, నాయకులపై చేస్తున్న ప్రచారాలను ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేయడం జరుగుతుందని, వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారిగా పరిశీలించి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సోషల్ మీడియా వార్తలు, ప్రకటనలను పంపించడం జరుగుతుం దన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సోషల్ మీడియాలో వచ్చే వాటిని పరిశీలనలోకి తీసుకుని చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ రమేష్‌కూమార్, డీఐఈ మల్లేశం, ఏఓ సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**22 నామినేషన్లు**

ఎన్నికల నిబంధనలను పాటిస్తు జిల్లావ్యాప్తంగా





మంగళవారం 22 నామినేషన్లను స్వీకరించినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ తెలిపారు. ఈ సంద ర్భంగా హుజూర్ నగర్(89) నియోజకవర్గం నుండి గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్, జాజుల శ్రీకాంత్‌లు ఇండిపెండెంట్‌లుగా, కోదాడ(90) నియోజకవర్గం నుండి **మిగతా 2లో...**

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పకడ్బందీగా నిర్వహించాలి






**భువనగిరి, నవంబర్ 7 (మనం న్యూస్):** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. మంగళవారం నాడు ఆయన ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్.బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, నవంబర్ 18 తేదీన రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఆభరణాలు జప్తు చేసే సమయంలో మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రచారానికి సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకు నేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, నోడల్ అధికారిని నియమించి ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీపై సమీక్షించాలని తెలిపారు. గతంలో తక్కువ పోలింగ్ **మిగతా 2లో...**

# బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా

- రౌడీ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా యస్.పి కె.అపూర్వ రావు



**నల్గొండ నవంబర్ 7(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియో గంచుకునటకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తూ శాంతి భద్రతల విఘాతం కలిగించే వారి పట్ల ఎప్పుడికప్పుడు నిఘా పెడుతూ జిల్లాలో పాత నేరస్థులు, రౌడీ షీటర్లు,గత ఎన్నికల్లో శాంతి భద్రతల విఘాతం కల్గించి **మిగతా 2లో...**

# మరో ధర్మబిక్షంలా....ప్రజా సేవ చేస్తా

- పేట సెగ్మెంట్‌లో నీలి జెండా ఎగురవేస్తాం
- ప్రజలకు మరింత బరోసాగా పాలనను కొనసాగిస్తాం
- పార్టీలకు అతీతంగా తనకు మద్దతు పలుకుతున్నారు
- ఈ నియోజకవర్గ జనం చైతన్యవంతులు
- బహుజనులను అణగదొక్కాలని చూస్తే ఊరుకోం: వట్టె జానయ్య



**సూర్యాపేట నవంబర్ 07 మనం ప్రతినిధి:** సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడతానని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం నియోజవకర్గ పరిధిలోని ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని మంగళ్‌తండా, పేట రూరల్ పరిధిలోని ఇమాంపేట, పట్టణంలోని 17, 34వ వార్డులలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన కార్యకర్తలు వట్టె **మిగతా 2లో...**

# అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ: మంత్రి



**సూర్యాపేట నవంబర్ 07 మనం ప్రతినిధి:** రాష్ట్రంలో కోటి ఎకరాల భూమిని సాగులోకి తెచ్చి, ఒక కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... దేశంలో నేటికి 30 నుండి 40 శాతం ప్రజలు ఒక పూట తిండితిని రెండు పూటలు పస్తులుంటుంటే, మూడు పూటల ప్రజలకు తిండి పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణానే అని అన్నారు. అది బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆశయాల మేరకు పని చేశానని, ప్రపంచస్థాయి పట్టణాల సరసన సూర్యాపేటను చేర్చడమే నా స్వప్నమని, రానున్న ఎన్నికల గురించి తామేమి ఆలోచించడంలేదని భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్నామని, **మిగతా 2లో...**

c m y k

## బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి లక్ష రూపాయల జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

పలు కేసులలో ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేసినప్పటికీ మిర్యాలగూడ ఒకటవ పట్టణ పరిధిలో గల గాంధీ నగర్ కి చెందిన రౌడీ షీటర్ ఇంజమూరి కొండల్ అనే వ్యక్తిని ఎన్నికల నిబంధనల ప్రకారం బైండవర్ చేసిన మరుసటి రోజే నిబంధనలను అతిక్రమించి అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తి పై దాడి చేయగా బాధితుడి పిర్యాదు మేరకు నిందితుడు కొండల్ పైన మిర్యాలగూడ ఒకటవ పట్టణ సీఐ రాఘవేందర్ కేసు నమోదు చేసి బైండవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గాను రెండవ సారి మిర్యాలగూడ తహసిల్దర్ హరిబాబు గారి ముందు హాజరు పరచగా నిందితునికి ఒక లక్ష రూపాయల జరిమానా విధించడం జరిగిందని యస్.పి గారు తెలిపారు.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు జిల్లా యస్.పి**

ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణం ప్రజలు ఓటు హక్కు వినియోగంచుకునుటకు జిల్లా పోలీస్ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమించి శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు జరినమా గానీ ఒక సంవత్సరంపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు.ఎవరైన రౌడీ కార్యకలపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే డైయల్ 100 గానీ సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరు తెలిపారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఖాళీ అవుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్: సంకినేని



**సూర్యాపేట టౌన్ నవంబర్ 07 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు బిజెపిలోకి చేరడంతో ఆ పార్టీలు ఖాళీ అవుతున్నాయని, రోజురోజుకు బిజెపి లోకి వలసలరోజు పెరిగిపోతుందని ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇవ్వడంతో నియోజకవర్గం లోని విజ్ఞులైన ప్రజలంతా బిజెపికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. బిజేపితోనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పల్లపు లింగయ్య, వీరయ్య, పరశురాములు, ఆశోక్, రాము, అఖీల్, మీనయ్య, రాములు పాల్గొన్నారు.

# ఎప్పుడో ఒకసారి నేను సీఎం అవుతా

(మొదటి పేజీ తరువాయి)

అయ్యారు అన్నారు.నేను కూడా ఎప్పుడో ఒకసారి నల్లగొండ నుంచి సీఎం అవుతాఅని అన్నారు.ఇప్పుడు ఆ కోరిక లేకున్నా ఎప్పుడో ఒకసారి అయి తీరుతుంది అని అన్నారు.ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చింది అన్నారు.త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నాడు.నీళ్లు నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరం.రైతులు ఆత్మహత్య చేసుకున్న రుణమాఫీ చేయడం లేదు అన్నారు.విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే వారి ఇంటికి వెళ్లి ఉద్యోగాలు ఇస్తామని చెప్తున్నారు అని అన్నారు.రైతులకు ,విద్యార్థులకు బతికున్నప్పుడు అందని సహాయం చనిపోయినప్పుడు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు రుణమాఫీ, ఉద్యోగ నియామకాలు చేపడితే వారి ఆత్మహత్యలు ఉండేవి కావని అన్నారు. టిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగుల పర్మినెంట్ , ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తాం.ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ను ఫామ్ హౌస్ కే పరిమితం చేయాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు అన్నారు.పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవు.. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు.ఆయన నియంత పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి జగదీష్ రెడ్డి సంస్కారహీనుడు అని వ్యాఖ్యానించారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.సైకిల్ మీద తిరిగిన మంత్రి జగదీష్ రెడ్డి 5000 కోట్లు ఎలా సంపాదించాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 స్థానాలను గెలుస్తాము. కమిషన్ల కోసమే కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్ లు చెక్కుచెదరలేదు. కమిషన్ల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులన్ని కుంగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీలకతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి జడ్పికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేషన్ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఏ ఏ ఖాన్, ఎండి బషీరుద్దీన్, ఎండి ఇబ్రహీం అలీ, ఎండి ఖలీల్ పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఇండిపెండెంట్‌లుగా బెల్లంకొండ నవీన్, పిట్టల సైదులు, ఆల్ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ నుండి మల్లెబోయిన ఆంజనేయులు, షేక్ అబ్దుల్ మాలిక్, ప్రజావాణి పార్టీ నుండి లింగిడి వెంకటేశ్వర్లు, సూర్యాపేట(91) నియోజకవర్గం నుండి ప్రజావాణి పార్టీ నుండి లింగిడి వెంకటేశ్వర్లు, ధర్మసమాజ్ పార్టీ నుండి చెరుకు కిరణ్‌కూమార్, వీరకూమారి, మర్రి నెహామియా, ఇండిపెండెంట్‌లుగా గుడిపల్లి మధుకర్, తులసి, లింగారెడ్డి, బహుజన్ ముక్తి పార్టీ నుండి పల్లెటి రమేష్, తుంగతుర్తి(96) నియోజకవర్గం నుండి ఎంసిపిఐ(యు) నుండి వీరపాపయ్య, ఇండియన్ నేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి గుడిపాటి నర్సయ్య, ఇండిపెండెంట్ నర్సయ్య, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జానయ్యలు నామినేషన్‌లు వేశారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్‌లు వేసే సమయంలో నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

**సివిజిల్ యాప్‌పై విస్తృతంగా ప్రచారం కల్పించాలి**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తు నిష్పక్షపాతంగా తమ విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. మంగళవారం హైదారాబాద్ నుండి డీజిపి అంజనాకూమార్, ఎన్నికల పరిశీలకులతో కలిసి ఎన్నికల అధికారులతో విడియో కాన్ఫిరేన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......నామినేషన్ ప్రక్రియా ముగిసిన అనంతరం అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలను సర్ధుబాటు చేయాలని, అధనపు బ్యాలెట్‌లను తీసుకోవాలని సూచించారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను 3 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని, తనిఖీలలో పట్టుబడిన నగదు, బంగారం, ఇతర ఆభరణాలను జప్తు చేసే సమయంలో ఈఎస్ఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలని, ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణి చేయాలని, పోలింగ్ నమోదు తక్కువగా జరిగిన కేంద్రాలపై అధిక దృష్టిని పెట్టాలి, సి విజిల్ యాప్ తప్పకుండా ప్రజలకు విసృతంగా ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే, అధనపు కలెక్టర్ ప్రియాంక, నోడల్ ఆఫీసర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరో ధర్మబిక్షంలా....ప్రజా సేవ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)



జానయ్య సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన ప్రజలను కేవలం పాలకులు ఓటు బ్యాంకు రూపంలోనే చూసారే తప్పపదవుల విషయంలో మాత్రం వివక్ష చూపారని విమర్శించారు. 50 ఏళ్ల క్రితం బిసి బిడ్డ ధర్మబిక్షం సూర్యాపేట శాసన సభ్యుడిగా ఎన్నికై నిస్వార్థంగా ప్రజా సేవ చేశాడని, ఆయన స్పూర్తితోనే నేడు బహుజన వాదాన్ని ముందుకు తీసుకొచ్చానని తెలిపారు. అధికార పార్టీ నాయకులు తనపై ఎన్ని నిర్భందాలకు గురి చేసిన చివరకు తనను అంతమొందించాలనే కుట్రలు చేసిన, వాటన్నింటిని ఎదుర్కోని బహుజనుల అభివృద్ధి కోసం నడుం బిగించారని అన్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా 60 శాతానికి పైగా ఉన్న బహుజన బిడ్డలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నీలి జెండాను ముందుకు తీసుకెళుతు, పేట సెగ్మెంట్‌లో తొలిసారి బిఎస్పీని గెలిపిస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత భరోసాగా ఉండేలా పాలనను కొనసాగిస్తానని, బహుజన బిడ్డగా అసెంబ్లీలో అడుగు పెట్టి నిరంతరం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అనగారిన వర్గాలకు పదవులు దక్కే విధంగా పోరాటం చేస్తానని, ఈ నియోజకవర్గంలో ధర్మ బిక్షం లాంటి మహోన్నత వ్యక్తిని గెలిపించుకున్న ఈ నేల, అదే స్పూర్తితో తనకు విజయాన్ని చేకూర్చుతారని తెలిపారు. ఇప్పటికే ప్రతి పక్ష పార్టీలు బహుజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని, ప్రజలు దీనిని గమనించాలని పేర్కొన్నారు. బహుజనులను అణగదొక్కాలని చూస్తే ఊరుకోబోమని, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తేలేదన్నారు. ఇప్పటికే పార్టీలకు అతీతంగా తనతో మాట్లాడుతూ మద్దతు పలుకుతున్నారని వెల్లడించారు. సూర్యాపేట ప్రజలు విజ్ఞానవంతులని, అధికార పార్టీ చేసిన ఆకృత్యాలను అన్ని గమనిస్తున్నారని, అభివృద్ధిపేర బినామీల చేత కోట్ల రూపాయాలను దోచుకున్న చరిత్ర మంత్రిదని, చైతన్య వంతులైన ప్రజలు తెలుసుకుని బిఎస్పీని గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాలు, జిల్లా కేంద్రానికి చెందిన ఉదయ్, నాగరాజు, ప్రేమ్‌కూమార్, మల్సుర్, ఆశోక్, పురుషోత్తం, ప్రవీణ్, నగేష్, సైదులు, సంతోష్, మహేష్, వెంకటేశ్, నర్సింహతోపాటు వివిధ పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు బిఎస్పీ కండువ కప్పుకున్నారు.

## అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ: మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేటకు పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. గతంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట నేడు స్మశాన వాటికలో షూటింగ్‌లకు కేరాఫ్‌గా నిలిచిన విషయాన్ని గుర్తుంచుకోవా లన్నారు. జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు. నూటికి నూరు శాతం వ్యానిఫెస్టోను అమలు చేసిన రాష్ట్రం ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.

# పంట పెట్టుబడికి రూ. 10 వేలు



**తిరుమలగిరి నవంబర్ 07 మనం న్యూస్:** ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు పంట పెట్టుబడికి ఎకరాకు రూ. 10 వేలను అందిస్తున్నారని, 24 గంటల ఉచిత విద్యుత్‌ను, గోదావరి జలాలతో సాగు నీరు, ఏ కారణంచేతనైన రైతు మృతి చెందుతే బీమా సొమ్ము రూ. 5లక్షలను అందించే విధంగా పథకాలను ప్రవేశ పెట్టాడని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తొండ, మర్రికుంట తండా, వెలిశాల తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయడానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌ను తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే కేసిఆర్ కిట్ అందించి దీంతోపాటుగా రూ. 13వేలు ఆడబిడ్డకు, రూ. 12వేలు మగబిడ్డకు అందిజేస్తున్నామని పేర్కొన్నారు. మరోకసారి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే వంట గ్యాస్ ధర రూ. 400కు, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్మల స్నేహలత, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, జడ్పిటిసి అంజలి, సర్పంచ్‌లు శాతవాహనరావు, వీరయ్య, పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, యాదగిరి, సతీష్‌కూమార్, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

# అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే



**తిరుమలగిరి, నవంబర్07(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి ఎవరు వచ్చిన గెలుపు తధ్యమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాలకుర్తి రాజయ్య అన్నాను. మంగళవారం మండల కేంద్రంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిశోర్‌కుమార్ పరిపాలన అన్ని రంగాలలో విఫలమైందని ఆయన పరిపాలనకు చరమగీతం పాడాలని అన్ని మండలాల మండల శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రుద్రమ చెరువు రిజర్వాయర్ తుంగతుర్తిలో వంద పడకల హాస్పటల్ తిరుమలగిరిలో బస్ డిపో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతనకల్లో పలు గ్రామాలకు బీటీ రోడ్లు రహదారులు మంజూరు చేయిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై స్థానిక బీఆర్ఎస్ నాయకుల అరాచకాలపై ప్రశ్నిస్తున్న యువకులపై పలువార్లు దౌర్జన్యంగా దాడులకు పాల్పడ్డారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రకృతి వనరులు దోపిడికి గురవుతున్నాయని స్థానిక సంపదను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దళిత బంధు పథకంలో 100కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. పలు మండలాల్లో రైతుల భూములు బలవంతంగా కబ్జా చేశారని ఎదురు తిరిగిన రైతులను హత్య చేశారని మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే భూములు కబ్జా అవుతున్నాయన్నారు. ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాగం సుధకార్‌రెడ్డి, దొంగరి గోవర్ధన్, అన్నెబోయిన సుధాకర్, పోలెబోయిన లింగయ్య, మోరపాక సత్యం, తొడుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ గెలుపు- అభివృద్ధికి మలుపు





– వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ప్రచారం

**హుజూర్‌నగర్,నవంబర్7,మనంన్యూస్:** పట్టణంలోని 10వ వార్డు, 5వ వార్డు, 229వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంఛార్జ్‌లు బాచిమంచి గిరిబాబు, కోలపూడి యోహాన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ మంగళవారం కనకదుర్గమ్మ దేవాలయంలో, సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసిన అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, మదిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వర్‌రావు, బచ్చు రామారా వు, రేపాకుల కోటయ్య, పులిచింతల సత్యనారాయ ణరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి, కంచర్ల అరవింద్‌రెడ్డి, దుగ్గి గుర్వమ్మ, నర్సిరెడ్డి, దేవరం సురేష్‌రెడ్డి, కంచెర్ల శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, కోలపూడి దయాకర్ , దగ్గుపాటి బాబురావు, కాంతయ్య, దేవిడ్,రాజేష్, అబ్రహం, ప్రవీణ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో 4నామినేషన్లు



**హుజూర్‌నగర్,నవంబర్7, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఇప్పటి వరకు 4గురు అభ్యర్థులు 4నామినేషన్లు వేశారని మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్‌లో నామినేష్ వేసిన వారిలో 1. వసుకుల సైదమ్మ (ఎంసీపీఐయూ), 2. గంగిరెడ్డి కోటిరెడ్డి (స్వతంత్ర ),3. ఉపేందర్ తండు (స్వతంత్ర ), 4, జాజుల శ్రీకాంత్(స్వతంత్ర )లు దరఖాస్తు చేసుకున్నారు.

## కాంగ్రెస్‌తో ఒరిగేదేమిలేదు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 07 మనం న్యూస్:** 2014 ముందు సూర్యాపేట, తర్వాత సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని 46వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేటలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, 24 గంటల పాటు విద్యుత్‌ను ఇస్తున్న రాష్ట్రం తెలంగాణనేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఒరిగేదేమిలేదని కర్ణాటక పరిస్థితి ఇక్కడ రావొద్దన్నారు. మూసి మురికి నీటికి స్వస్తి పలికి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామని, ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తెచ్చిన ఘనత జగదీష్‌రెడ్డిదేనని, మరోసారి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుంది



**జాజిరెడ్డిగూడెం, నవంబర్07(మనం న్యూస్):** బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని వేల్పుచర్ల సర్పంచ్ ఖమ్మంపాటి కర్ణాకర్ అన్నారు. మంగళవారం వేల్పుచర్ల గ్రామంలో ఖమ్మంపాటి సులోచన, సంపతి సుశీలను పరామర్శించి వారి కుటుంబాలకు రూ. 5000చొప్పున రూ. 10000వేలు అందించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మంపాటి నరేష్, కోఆర్డినేటర్ అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు సంపతి కిరణ్, మధుసూధన్, సాంబయ్య, ప్రశాంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ సూర్యాపేట పట్టణ ఇంఛార్జిగా గండూరి కృపాకర్ నియామకం




**సూర్యాపేట, నవంబర్07(మనం న్యూస్):** బహుజన సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్ ఆదేశాల మేరకు బీఎస్పీ సూర్యాపేట అసెంబ్లీ అభ్యర్ది వట్టే జానయ్యయాదవ్ సూచనల మేరకు సూర్యాపేట పట్టణ ఇంఛార్జిగా పట్టణ 5వ వార్డులో ప్రముఖ నాయకులు గండూరి కృపాకర్‌ను నియమిస్తు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొండా భీమయ్యగౌడ్ ప్రకటించారు. ఈసందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్యయాదవ్ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**హుజూర్‌నగర్, నవంబర్7,మనంన్యూస్‌:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజ సహిత పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రసాద నివేధన నిర్వహించి భక్తులకు నివేధించారు. ఈ కార్యక్రమలో ఆలయ ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార చార్యులు, మనోహర చార్యులు, అయ్యప్పస్వాములు యరగాని రామస్వామి, గుర్వయ్య, వెంకన్న, చందు, పవన్, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్, యరగాని రమేష్, ఉపేందర్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## 10న సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్

### – సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్7,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రజా పోరాటాల రథసారధి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కోడలు మల్లు లక్ష్మి ఈనెల 10న నామినేషన్ వేస్తున్న సందర్భంగా సీపీఎం కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... లౌకిక తత్వాన్ని కాపాడం,మహిళలకు 3శాతం రిజర్వేషన్లు, మహిళ రక్షణ చట్టాలు, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, జాబ్ క్యాలెండర్ కై మల్లు లక్ష్మి బరిలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారెపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, అనంత ప్రకాష్, యాకూబ్, నగేష్, పాండునాయక్, సైదులు, వెంకన్న, మండల కార్యదర్శులు పోషనబోయిన హుస్సేన్, మల్లేశ్వర్‌రెడ్డి, బాలునాయక్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా

### – ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**హుజూర్‌నగర్,నవంబర్7,మనంన్యూస్‌:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం 24వ వార్డు ఇంఛార్జ్ తండు సాయిరాం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలంయలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా ఉంటుందని అభివృద్ధి సంక్షేమం కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, నాగరాజు, పర్వతాలు, రాజేష్, రేణుక, వరలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే బిజెపి లక్ష్యమన్న గూడూరు...

### మార్నింగ్ వాకర్స్ తో బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి...





**భువనగిరి, నవంబర్ 7 (మనం న్యూస్):**ఆరోగ్య తెలంగాణ సాధ్యం కావాలంటే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళ వారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ మరియు స్థానిక చెరువు కట్ట వద్ద మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఇష్ట గోష్టిగా మాట్లాడుతూ ఆనందం, ఆహ్లాదం,ఆరోగ్యం అనేవి వాకింగ్, యోగా లాంటి సాధనాల ద్వారానే సాధ్యమవుతుందని, ఆరోగ్యం పట్ల అవగాహనతో ప్రతినిత్యం వాకింగ్ లో కలుసుకుంటున్న భువనగిరి మిత్రులను గూడూరు నారాయణ రెడ్డి అభినందించారు. కమిషన్లకు కక్కుర్తి పడిన చంద్రశేఖర రావు ప్రభుత్వం పదేళ్ల నుండి మద్యంపై వచ్చే ఆదాయం పైనే దృష్టి సారించిందని తెలంగాణను ముఖ్యంగా యువతను తాగుబోతులుగా తయారుచేసి వారిలో చైతన్యాన్ని లేకుండా చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసలు అయిన యువత అతిపిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబాలు నాశనం అవుతున్నాయని అయినా కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం మద్యంపై మరింత ఆదాయాన్ని పెంచే దిశగానే ఆలోచనలు చేస్తుందని ఆయన విమర్శించారు. జాతి సంపదైనా మానవ వనరులను కాపాడుకోవాలంటే అందరికీ ఆరోగ్యం ఎంతో అవసరం అని దీనిని గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో 126 దేశాలను ఒప్పించి యోగాకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకోవచ్చారని అటువంటి విజినరీ లీడర్షిప్ రాష్ట్రంలో కూడా ఎంతో అవసరం ఉందని అన్నారు. గుజరాత్ రాష్ట్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో వేల పార్కులు నిర్మించబడ్డాయని, సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉన్న ఆ రాష్ట్రంలో ప్రతిరోజు విద్యార్థులు యువకులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఆయా పార్కులలో వాకింగ్, యోగా, ధ్యానం వంటివి సాధన చేస్తుంటారని అటువంటి సంస్కృతి తెలంగాణలో కూడా రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తనను భువనగిరి శాసనసభ్యునిగా ఎన్నుకుంటే గూడూరు ఫౌండేషన్ ద్వారా నిరంతరం ఆరోగ్య అవగాహన శిబిరాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు, రత్నపురం శ్రీశైలం, కౌన్సిలర్ సుమ వెంకటేష్, కందారి శ్రీధర్, కొల్లోజు సతీష్, బెండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- **ఎంపీపీ శ్వేత రవీందర్ రెడ్డిలి**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఅర్ఎస్‌ను గెలిపిస్తాయి**
- **ఒకరిద్దరూ పార్టీ మారిన బిఆర్ఎస్‌కు నష్టం లేదు**





**మనం న్యూస్ నాంపల్లి** దేశంలో ఎక్కడ లేని పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి తీసుకు వస్తాయని ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు వ్యక్తులు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి నష్టం ఉండదని దిమాక్యం చేశారు మా నాయకుడు సీఎం కేసీఆర్ ఆశీర్వదించి పంపిన మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరన్నారు. పార్టీ మారే వ్యక్తులు వారి సొంత లాభాల కోసం పార్టీ మారుతున్నారు తప్ప ప్రజల సంక్షేమం కొరకు కాదన్నారు. వృద్ధప్యంలో కడుపులో పుట్టిన కన్న కొడుకులు తల్లిదండ్రులను పట్టించుకోలేని పరిస్థితుల్లో వారందరికీ అండగా ఉండేందుకు ఆసరా పెన్షన్ ద్వారా రూ.2016లు ఇస్తూ వారికి అండగా ఉంటున్న సీఎం కేసిఆర్ కు ప్రతి ఒక్కరు అండగా బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ మంచినీళ్ల పథకం చెప్పుకుంటూ పోతే దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలైతున్నాయి అంటే అది కేవలం సీఎం కేసీఆర్ సామర్థ్యం వల్లనే అన్నారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం కేసీఆర్ కు అండగా ఉండి ఆయన్ని మూడోసారి సీఎం గా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవాలంటే మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి నరసింహారావు, సర్పంచ్లు కుంభం విజయ కృష్ణారెడ్డి, నాగులవంచ శ్రీలత, సర్దార్, బుషిపక లీల ప్రియా నగేష్, కరీంగు నరసింహ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద శత్తు యువకుడు మృతి





**చింతలపాలెం మండలం నవంబర్ 7 (మనం న్యూస్):–** చింతలపాలెం మండలం పాత వెల్లటూరు గ్రామం పశువులు మేపటం కోసం ఆదివారం ఉదయం 12:00 సమయంలో ఇంటి దగ్గర నుండి పశువులను తోలుకొని కీర్తి గోపి(20) వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని సోమవారం రోజు చింతలపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా సోమవారం సాయంత్రం గోపి మృతి దేహం పాత వెల్లటూరు శివారులో కృష్ణా నది నీటిలో తేలియాడుతూ కొందరకు కనపడగా వారు గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా ఈ మృతదేహం కీర్తి గోపి దిగా గుర్తించగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వటంతో నది దగ్గరకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకున్నారు. బాడీ మరీ డీకంపోజ్ అవటం వలన మంగళ వారం రోజు అక్కడే పోస్టుమార్టం నిర్వహించి. మృతి దేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## హనుమాన్ దీక్ష మాలాధారణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మనం న్యూస్ నాంపల్లి:** ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రారంభమయ్యే హనుమాన్ దీక్షను భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించి హిందూ ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి మండల అధ్యక్షులు కర్నాటి గోవర్ధన్ సీనియర్ గురు స్వాములు కాటం శంకర్ కొండపల్లి రమేష్ మెగావత్ పాండు కాటం వెంకటయ్య కర్నాటి శ్రీహరి నాంపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజారిటీతో గెలవడం కాయం: బండ నరేందర్‌రెడ్డి

**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్ ):** నకిరేకల్ చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజారిటీ తో గెలవడం కాయం అని బండ నరేందర్ రెడ్డి చిట్యాల మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం లో అన్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య అధ్యక్షతన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసే సంక్షేమ పథకాలను ప్రజలకి ప్రతి గడప గడప కు వివరించాలి అని కౌన్సిలర్ లకు, బూత్ స్థాయి నాయకులకు, బిఆర్ఎస్ కార్యకర్తల



కు దశ దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఎవ్వరు ఎన్ని మభ్య పెట్టిన మన తెలంగాణ లో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గా కేసీఆర్, మన నకిరేకల్లో చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజారిటీ తో గెలవడం కాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరేళ్ల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, గుండె బోయిన సైదులు, కౌన్సిలర్ లు గోధుమ గడ్డ జలందర్ రెడ్డి, బెల్లి సత్తయ్య, జిట్టా బొందెయ్యా, సిలివేరు శేఖర్, పందిరి రమేష్ , జమండ్ల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్లు పాటి మాధవ రెడ్డి,ఎండీ జమీరుద్దిన్, సుకుర్, రుద్రవరం యాదయ్య, కాందాటి రమేష్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, మారగోని రమేష్, శిలా సత్య నారాయణ, దాసరి నర్సింహా, పోలపల్లి సత్యనారాయణ, జగిని బిక్షం రెడ్డి, ఇరగ దిండ్లగణేష్, బొర్రా రెడ్డి, పాల బిక్షం కోమటిరెడ్డి రామ్ రెడ్డి, ఆరూరి సత్తయ్య, ఆవుల ఆనంద్, చిత్రగంటి ప్రవీణ్, కొల్లోజు శ్రీనివాస్, ఎండీ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్):** నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొత్త సురేష్ యాదవ్, గుండెబోయిన నాగరాజు, ముత్యాల శివ, బొబ్బలి శంకర్, బొబ్బలి గణేష్ ,బాలు యాదవ్, గుండెబోయిన పరమేష్, కొత్త అశోక్, జంగిల్ శంకర్, జానీ, గుండబోయిన అనిల్ తదితరులు ఉన్నారు. కేతపల్లి మండలం కొత్త పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మంద అశోక్, చింత ప్రభాకర్, చందుపట్ల శేకర్, చందుపట్ల రవీందర్, మునగ లక్ష్మయ్య, చింత సర్వయ్య, చింత సైదులు తదితరులు ఉన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు సుమారు 50 మంది నకిరేకల్ ఎమ్మెల్యేచిరుమర్తిలింగయ్య సమక్షం లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాల నవీన్, చల్ల కుమార్, దేశపాక సాయి, బూడిద ప్రవీణ్, కురెళ్ళ సురేష్, కుక్కల సిద్దు, వంగూరి అరుణ్, దండు శేకర్ తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీకి రాజీనామా చేసిన శేపూరి రవీందర్



**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్):** బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు , కార్యకర్తలతో కలిసి మంగళవారం బిజెపి పార్టీ సభ్యతానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీలో మెరుగైన నాయకత్వం లేదని తెలిపారు. తనతో ఉన్న కార్యకర్తలకు బిజెపి పార్టీ ద్వారా న్యాయం జరగదని, కార్యకర్తలకు అండగా ఉండదని తెలిపారు. తదుపరి నిర్ణయం నాయకులతో, కార్యకర్తలతో సమీక్షించి సరైనా ఆలోచన చేస్తామని అన్నారు. బీజేపీ పార్టీకి రాజీనామా చేసిన వారిలో నకిరేకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ చెరుకు లింగస్వామి గౌడ్, శేరుబావి గూడెం వార్డ్ మెంబర్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి చేపూరి రాజు, జిల్లా నాయకులు ఇమ్మడి విజయ్ కుమార్, పాకాల దినేష్, ఆగు సైదులు, చేగురి మహేష్, జిట్ట నాగరాజు, పిట్ల దుర్గయ్య, సుంచు రవి, జిట్ట దశరథ, శివరాత్రి కొండల్, శివరాత్రి అలివేలు, చేగురి జానీ, గంజి కృష్ణ, గంజి రాజేష్, చేపూరి శ్రీనివాస్, గంజి తులసీ దాస్, వెంకటేష్, సింగిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



**మనం మోత్కూర్ :** ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు ఆందోళనలు మరచి సోనియా గాంధీ, ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరున్నామని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాదారులకు, విద్యార్థులతో మందుల సురేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ తుక్కుగూడలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రతి గడపకు తెలియజేస్తూ బీఆర్ఎస్ పాలనలో మోసపోయిన నిరుద్యోగులను కౌలు రైతులను మహిళలను దళిత కాలనీలలో గట్టిగా ప్రచారం చేసి ఆయా వర్గాలకు జరిగిన మోసాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను,సీనియర్ నాయకులు వంగాల రాములు, కొమురమ్మ, పల్లపు శ్రీరామ్, మచ్చగిరి,గణేష్,మహేష్, యాదగిరి ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బయ్య శర్మ చేసిన సేవలు చిరస్మరణీయం: ఎంపీటీసీ బట్టు అనురాధ సర్పంచ్ కిషన్ రెడ్డి



**చింతపల్లి నవంబర్ 7(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కొలుకులపల్లి గ్రామానికి చెందిన మురుకుంట్ల వెంకటసుబ్బయ్య శర్మ ప్రజలకు చేసిన సేవలు గ్రామ సర్పంచ్ బట్టు కిషన్ రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ తెలిపారు. మంగళవారం కొడుకులపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి ఉంటూ పౌరోహిత్యంలో ఎన్నో శుభకార్యాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడాని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు మురుకుంట్ల సీతారామయ్య శర్మ, రవి శర్మ , వేద బ్రాహ్మణులు రాజేశ్వర శర్మ, డేరం భాస్కర్ శర్మ, శ్రీనివాస శర్మ, ఉస్మానియా యూనివర్సిటీ, విశ్రాంత ఉపాధ్యాయులు మసన చెన్నప్ప, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో భేటీ పడావో, భేటీ బచావో కార్యక్రమం



**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్):** అమ్మాయిలు మంచిగా చదువుకొని అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని భేటీ పడావో, భేటీ బచావో మిషన్ జిల్లా కోఆర్డినేటర్ బి ఝాన్సీ లక్ష్మి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అన్నారు. అమ్మాయిలకు బాడ్ టచ్, గుడ్ టచ్ గురించి మరియు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అండాలు, పద్మ, సునీత, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపుకు కృషి చేస్తా – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్7,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుస్తారని ఆయన గెలుపుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా అసమ్మతి నేతగా ఉన్న జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వారితో మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ముఖ్యనాయకులు విబేదాలు పక్కనపెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.

## యూత్ కాంగ్రెస్ మోత్కూర్ మండల అధ్యక్షునిగా అవిశెట్టి కిరణ్



**మనం మోత్కూరు:** మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అవిశెట్టి కిరణ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అవిశెట్టి కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై అహర్నిశలు కష్టపడతానని అన్నారు తన నియమాకానికి సహకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఇంచార్జ్ నాగిరెడ్డి సందీప్ రెడ్డి, మమతా నాగిరెడ్డి, వెలిమినేటి సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మాజీ తుంగతుర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ నాయని ప్రవీణ్, గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారుపోతుల, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకుడు నిమ్మల శ్రీనివాస్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## మూడవసారి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

29



**మనం మోత్కూర్:** తుంగతుర్తి నియోజకవర్గంలో మూడవసారి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని నాలుగో బూత్ లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ళ పరమేష్, మున్సిపాలిటీ అధికార ప్రతినిధి మెంట నగేష్, సీనియర్ నాయకులు నకిరేకంటి శ్రీను, మున్సిపాలిటీ యూత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, యువజన నాయకులు కూరెళ్ళ రాజశేఖర్, కూరెళ్ళ మహేష్, కూరెళ్ళ శ్రీశైలం, కూరెళ్ళ నాగరాజు, కూరెళ్ళ సతీష్, కూరెళ్ళ కిషోర్, కూరెళ్ళ ప్రశాంత్ తదితరులు.. పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిని కలిసిన పందిరి శ్రీనివాస్



**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మిల్లర్స్ ప్రతినిధి పందిరి శ్రీనివాస్ బుధవారం భువనగిరి ఎంపీ, నల్గొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని నల్గొండ లో కలిశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. చిట్యాల మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వారితో పాటు ఉన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన అనాజిపురం గ్రామ యువత



**భువనగిరి, నవంబర్ 7 (మనం న్యూస్):** భువనగిరి మండలం ఆనాజీపురం గ్రామంలో మంగళవారం 40 మంది యువత భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, అనాజీపురం ఎన్నికల ఇంచార్జి సూరేపల్లి రమేష్ ఆనాజీపురం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్క అశోక్, ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలవాలని ఇంటింటికి ప్రచారం



**చండూరు నవంబర్ 7 (మనం న్యూస్):**బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలవాలని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండలంలోని శిర్దపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం ముమ్మనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బి ఆర్ ఎస్ సంక్షేమ పథకాలను గ్రామంలో వివరించారు. పథకాలు భేష్ గా ఉన్నాయన్నారు. మునుగోడు ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్యనే ఉన్న వ్యక్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇడికోజు వెంకటాచారి, మండల సమితి కన్వీనర్ సిద్ధ గొని నగేష్, ఆనంద్, లక్ష్మయ్య, బొల్లం శ్యాంసుందర్,గుంటూజు నరేష్,శివలింగం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

- 4వేల కోట్లతో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గొంగిడి సునీత
- ఆలేరులో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
-డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, నవంబర్ 7 (మనం న్యూస్)** కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి జరిగిందని, ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత నాయకత్వంలో 4వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి చేశారని టేస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు, గుండాల మండలం అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు అవసరమైన టువంటి పథకాలను కూడా అమలు చేస్తూ ప్రతి ఇంటికి ఒక పథకాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తుతోపాటు రైతుబంధు రైతు బీమా నాణ్యమైన ఎరువులను విత్తనాలను అందించి రైతులను ఆర్థికంగా ఎదిగేట్లు చేశారని అన్నారు. గొంగిడి సునీత ఆలేరులో ఉంటూ గ్రామ గ్రామంలో తిరుగుతూ ప్రజల వెంటనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారని ఆలేరులో బీఆర్ఎస్ 50 వేల పైచిలుకు ఓటుతో మెజార్టీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు ఉపసర్పంచ్ ఎర్ర పోచయ్య, మాజీ సర్పంచ్ నమిల పాండు, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టే మల్లేష్, నేతి నరసింహారెడ్డి మల్లేశం శ్రీనివాస్ శివకుమార్ నరసింహ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి



**కోదాడ,నవంబర్ 07మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చందర్రావు లు అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం లో బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల మాజీ అధ్యక్షులు,ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు ,మాజీ సర్పంచ్ భాష బోయిన భాస్కరరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ విధానాలకు విసిగిపోయి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. భాస్కర్ కోదాడ మండలంలో బీసీ నాయకునిగా మంచి గుర్తింపు ఉన్న నాయకులని ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి అన్నారు. కాగా భాష బోయిన భాస్కరరావుతో పాటు ఆయన అనుచరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం(బాబు), చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఎండి మహబూబ్ జాని,ముత్తవరపు పాండురంగారావు,గరినే కోటేశ్వరరావు, కెఎల్ఎన్ ప్రసాద్,వంగవీటి రామారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,అల్తాఫ్ హుస్సేన్,మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,పందిరి నాగిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్,రేవూరి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



- కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

**నాగార్జునసాగర్ నవంబర్ 7 మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం పైలాన్‌లోని 10 వార్డ్ కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 300 మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని నాగార్జునసాగర్ లో ప్రజలకు బీసీ కాలనీ, ఉచిత కరెంటు, సాగర్ డ్యాం కూడా నిర్మించామన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైన్స్ ప్రసాద్,ఓర్సు నరసింహారావు, తిరుమల్కొండ శీను, కృష్ణ, సుమన్, ఉంగరాల శీను, రాజు, జంగయ్య, వేణు, శంకర్,రంగారెడ్డి, రామాంజనేయులు, తిరుపతి వెంకటేశ్వర్లు, శంకర్ నాయక్, వెంకటస్వామి, రమణక్క తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి భారీ చేరికలు



**మునుగోడు నవంబర్ 07(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం రోజున రత్తిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. సురిగి నరసింహ గౌడ్, బొమ్మగాని అనిల్ గౌడ్, ఊకోండి గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్యడి మధు, యూత్ అధ్యక్షుడు జాలా శ్రీశైలం యాదవ్, బోయపల్లి శ్రీను, సిద్ధగోని దశరథ, బొమ్మ గోని ఆంజనేయులు, బొమ్మగొని లింగస్వామి, బొమ్మ గొని రామచంద్రం, కిష్టాపురానికి చెందిన సురిగి వెంకటరమణ, చలమల టీం నజీర్ బాబా, మేకల శివ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బీజేపీ నుండి కాంగ్రేస్‌లోకి చేరికలు



**మర్రిగూడ,(నవంబర్ 07)మనం న్యూస్:**మర్రిగూడ మండలం కొండూరు గ్రామం నుండి బీఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ ఆధ్వర్యంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఎండి షఫీ, రఫీ, సలీం, జాల జంగయ్య, జంగిట్టి వెంకటేష్ ,సాలార్, జనగాం యాదగిరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్, ట్రెజర్ కొట్టం శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖదీర్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం

**భూదాన్ పోచంపల్లి,నవంబర్07(మనం న్యూస్):** మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదో వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం ఓటర్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు హామీలు అమలుపరిచి తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జినుకాల కుమార్ ,కూరపాటి బాబు, పె%శీ%డం భాను, జోగు శ్రీనివాస్, బైరు రామాంజనేయులు, కీర్తి సంజీవ,జునుకుల జయసూర్య, కీర్తి భాస్కర్, అమృతం సిద్దేశ్వర్, రుద్ర చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..







**– యాదగిరిగుట్ట అభివృద్ధికి కట్టుబడి ఉన్న**

**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**యాదగిరిగుట్ట, నవంబర్ 7 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రిని వందల కోట్లతో పునర్నిర్మాణం చేశారని యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అవసరమైతే ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి అయినా సరే యాదాద్రి కి నిధుల వరదను తీసుకొస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. గుండ్లపల్లి శ్రీరామ్నగర్ ,పాత గుండ్లపల్లి, బీసీ కాలనీ ,యాదగిరిగుట్ట, ప్రశాంత్ నగర్,యాదగిరి పల్లి, గణేష్ నగర్ లలో తోపాటు పాత గుట్టలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట పునర్నిర్మాణంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగి ఎంతో మంది అభివృద్ధి చెందారని రాబోయే రోజుల్లో యాదగిరిగుట్టలో నివసిస్తున్నటువంటి స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు మేనిఫెస్టోలో పెట్టినటువంటి ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు అందిస్తారని అన్నారు. ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న గొంగిడి సునీతకు అడుగడుగునా మహిళలు మంగళహారతులతో నీరాజనం పలికారు. యాదగిరిగుట్ట ప్రజల నుండి ఆమెకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు ,సురేందర్ ఆవుల మమతా సాయి, పట్టణ అధ్యక్షులు పెళ్లి శ్రీధర్ గౌడ్, పాపట్ల నరహరి, ఆరె యాదగిరి గౌడ్, ఆరె శ్రీధర్ గౌడ్, గుండ్లపల్లి శ్రీధర్ గౌడ్ ,లింగం గౌడ్, ఆకుల పద్మ, కీసరి బాలరాజు, అంకం నరసింహ, ఆరే శివ గౌడ్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యం: రాజుగౌడ్



**చింతపల్లి నవంబర్ 7(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పడకంటి రాజు గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కిషన్ నాయక్ , జగన్ నాయక్ లు కాంగ్రెస్ పార్టీకి సభ్యత్వానానికి రాజీనామా చేసి దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి మాల్ మీదుగా రోడ్డు మార్గం ద్వారా వెళ్తూ వేంకటేశ్వర నగర్ (మాల్) లో మంగళవారము కొద్ది సేపు అగారు. వారికి పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ నాయకులు శాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో మౌనిక వసతి సౌకర్యాలు కల్పించడం కోసం సీఎం కేసీఆర్ కృషి అమోఘమన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలు నమ్మొద్దన్నారు. ఎన్నికల తర్వాత ఆసరా పెన్షన్ 5 వేలకు పెంపు, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా, రేషన్ సన్న బియ్యం, రైతుబంధు రూ.16 వేలకు పెంపు ఇలాంటివి ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ సామాన్యుడి కోసం తీసుకొస్తారన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుమన్ నాయక్, పడకంటి మల్లేష్,మోగుతాల దుర్గయ్య, కొప్పుల రాములు గౌడ్, మోగుతాల చంద్రయ్య దండుగుల జంగయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పదవులకు, సభ్యత్వాలకు రాజీనామా చేసిన నాయకులు



**త్రిపురారం నవంబర్ 7 మనం న్యూస్ :** త్రిపురారం గ్రామం లోని భారతీయ జనతా పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు ఈ రోజు మండల నాయకులు పొనుగోటి హరీష్ ఆధ్వర్యంలో పార్టీకి రాజీనామ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొనుగోటి హరీష్ మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారికీ గుర్తింపు ఇవ్వకుండా వారి అనుచరులకు పదవులు ఇస్తూ ఇతర కార్యకర్తలకు, పార్టీకి నిజాయతిగా పని చేస్తున్న వారికీ కనీస గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు నియోజకవర్గం లో నెలకొన్న అనిచ్చిత పరిస్థితుల వలన రాజీనామా చేస్తున్నాం అని అన్నారు.రాజీనామ చేసిన వారిలో మండల ఉపాధ్యక్షులు కొటురి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి -బొంత శంకర్,మండల ప్రధాన కార్యదర్శి ఉర్దడు రామకృష్ణ, మండల ప్రధానకార్యదర్శి చెదురుపల్లి శ్రీనివాస్ మండల బీసీ మోర్చ అధ్యక్షులు మెరుగు మహేష్, త్రిపురారం శక్తికేంద్ర ఇంచార్జి రెమడాల రమేష్,269 బూత్ అధ్యక్షులు చిట్టీమల్ల మహేష్,270 బూత్ అధ్యక్షులు బాజుపల్లి సాయి కుమార్,271బూత్ అధ్యక్షులు మామిడి మహేష్,272 బూత్ అధ్యక్షులు వల్లపూదాసు హుస్సేన్ Sc మోర్చ మండల ఉపాధ్యక్షులు -బోస్కా నాగరాజు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు -పర్రె సంపత్ బీసీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి-రావులశ్రీనివాస్, మండల నాయకులు మేకల మధు,మొఖరాల శ్రీను,గండికోట కోటేష్ ,పగడోజు సాయి కుమార్, ధారమళ్ళ శ్రీనివాస్,చిత్రల వెంకటేష్,అనుముల అర్జున్, బాలాగోని సైదులు,ప్రజ్జురి అనిల్,పజ్జురి మహేష్, తదితరులు ఉన్నారు.

## మౌలానా ఎహసానుద్దీన్ ఆశీర్వాదం తీసుకున్న కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్గొండ- నవంబర్ 7 (మనం న్యూస్)** నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి "మక్కా" దర్శించుకుని వచ్చిన సందర్భంగా జమీయత్ ఉలమా ప్రెసిడెంట్ మౌలానా ఎహస్సానుద్దీన్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో మౌలానాలు హాఫీజులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ళ శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్



**భూదాన్ పోచంపల్లి,నవంబర్07(మనం న్యూస్):**-మున్సిపల్ కేంద్రం నుండి 12 వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మరోసారి అధికారం చేపట్టి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని పైళ్ళ శేఖర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి బోనగిరి అభివృద్ధికి పాటుపడాలని ఓటర్లకు అవగాహన కల్పించడం జరిగింది, కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ దేవరాయకుమార్, పట్టణ శాఖ అధ్యక్షులు సీత వెంకటేష్,తడక రమేష్, దోర్నాల గణేష్,రుద్ర చిన్నకేశ్వర్లు,అంకం పాండు,భారత గిరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆలేరు నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 7 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆలేరు నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వీ శ్యాంసుందర్ రావు, ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై అసహనంతో, వ్యతిరేకతతో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆలేరు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళిత బంధు, బిసి బంధు వంటి అనేక పథకాలు కేవలం బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మాత్రమే ఇచ్చారని , నిజమైన పేద ప్రజలకు ఇవి అందడం లేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. నియోజకవర్గం లో ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. కనీసం స్థానిక ఎమ్మెల్యే ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వారికి అందుబాటులో లేకుండా పోయారన్నారు. అందరు సైనికులా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ శ్రీకాంత్, కర్ణాటక ఎమ్మెల్యే చంద్రులమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, బొట్టు అబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగరాజుపల్లి బిఆర్ఎస్ నాయకులు



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 7 (మనం న్యూస్):** మండల కేంద్రం లింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ వార్డు మెంబర్ అంబోజు మంగమ్మ స్వామి, మాజీ గ్రామ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు అంబోజు పిచ్చయ్య, నాయకులు ఎర్ర కృష్ణా రెడ్డి, నర్సింహాచారి, రవీందర్ చారి, యాదగిరి చారి, తుమ్మల వెంకట్ రెడ్డి, అంబోజు రాజేష్, మచ్చగిరి, నరేష్, రవి, వింజమూరి స్వామి, అంబోజు నవీన్, మరికొందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర గీతా విఠల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, ఉపసర్పంచ్ ఇంజమూరి పరమేశ్వరి, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, లింగా రెడ్డి, బుచ్చి రెడ్డి, తిరుమల్ రెడ్డి, మాసి రెడ్డి, వార్డు సభ్యులు మేకల మహేందర్ రెడ్డి, బోయిన ఐలయ్య పాల్గొన్నారు.

## స్వీట్ హౌస్‌లపై ఆకస్మికంగా దాడులు



**భువనగిరి, నవంబర్ 7 (మన న్యూస్):** భువనగిరి పట్టణంలోని పలు స్వీట్ హౌస్‌ల పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ మరియు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి గార్లు ఆకస్మికంగా దాడులు జరిపారు స్వీట్ హౌస్ ల అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హేచ్చరించారు వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండాఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హేచ్చరించారు.

## కుంభంను గెలిపించాలని కోరుతూ జంగారెడ్డి పల్లిలో ప్రచారం



**వలిగొండ, నవంబర్ 7 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం వలిగొండ మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో ఇంటిట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని వారు వివరించారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు. కేసీఆర్ ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పిన ఓటమి పాలు కాక తప్పదని వారన్నారు. రాష్ట్రంలో నియంత పరిపాలన దగ్గరపడే రోజులు వచ్చాయని బి ఆర్ ఎస్ పార్టీని తుంగలో తొక్కాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికుడైన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిశాటి అంజిరెడ్డి, చెమ్మయ్య, బండారు నరసింహారెడ్డి, తుమ్మల శ్రీనివాస్, పాండు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పించాలి: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్



**చింతపల్లి నవంబర్ 7 (మనం న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే దేవరకొండ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీ లకు సంబదించిన కార్యకర్తలను ఎంపీపీ కొండూరు భవాని పవన్. జిల్లా కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నెనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరెక్టర్ శ్రీను బేధారకోట భాస్కర్ మొగుతల మహేష్ వీర్మల్ల వెంకటేష్ కోడిదుటి జంగయ్య. అల్వాల జైపాల్, వహీద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము దైర్యం ప్రతిపక్షాలకు లేదు:ఎమ్మెల్యే బొల్లం

**-ఉత్తం దంపతులపై ప్రజలకు విశ్వాసం పొయ్యి చానా ఏండ్లయ్యింది:మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి**

**-ప్రజల దీవెనులు మెండుగా ఉన్నాయి. కమిట్మెంట్ తో ముందుకు పోదాం.**

**-ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది..ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుంది :ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**అనంతగిరి నవంబర్ 07 (మనం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము దైర్యం ప్రతిపక్షాలకు లేదని తెలంగాణకు బీఆర్ఎస్సే సరైన పార్టీ అని తెలంగాణకు ముఖ్యమంత్రి కేసీఆరే శ్రీరామ రక్షా అని శాసనసభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖానాపురం, వెంకట్రామాపురం, కొత్త గోల్ తండా, పాత గోల్ తండా గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 30 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలి అని పిలుపు నిచ్చారు. గడప గడపకు మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే అన్నారు. కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అన్న ఎమ్మెల్యే, మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ ఎస్ పార్టీది మాత్రమే అన్నారు. చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్‌కు వంద ఉంటే.. చెప్పుకోవడానికి కాంగ్రెస్‌కు ఏమి లేదు అన్నారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే... గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగునీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతుల సర్వతోముఖాబి. వృద్ధి, మహిళాభ్యున్నతి, గ్రామాలు, పట్టణాల అభివృద్ధి. ఇలా ఏ రంగం చూసిన అభివృద్ధిలో7 ముందుకుపోతున్న తీరు స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ అభివృద్ధి పరుగు లు ఆగకుండా ఉండాలంటే.. అందరూ ఆశించిన బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకోవాలంటే ముచ్చ టగా మూడోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడం ఒక్కటే మార్గం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలు నీటిమూటలేనని, వారికి మాటలు తప్ప చేతలు తెలియవని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోదాడ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిదర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి మాగి యాకోబ్,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, రఘు,నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, పుల్లారావు,నారాయణ రెడ్డి, భిక్షమయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు,నాయకులు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో నమ్మకం పెరిగింది

**-కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు పర్వం**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట, నవంబర్ 7 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను కు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, ఇది గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ పథకాలను కాపీ చేశారని బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ ఆలేరు నియోజకవర్గం లోనూ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్టలోని బీర్ల ఐలయ్య నిలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అంటూ కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఆలేరు నియోజకవర్గం లోని గుండాల మండలం పెద్దపడిశాల,గంగాపురం గ్రామాల నుండి,యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి, బొమ్మలరామారం మండలం తూముకుంట ,చీకటిమామిడి గ్రామాల నుండి,రాజపేట మండలం రేణిగుంట,తుర్కపల్లి మండలం మల్కాపురం, ఆత్మకూరు మండలం తుక్కాపురం,గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడం ఖాయమని ఆలేరు నియోజకవర్గంలో 10 సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి ఏమి జరగలేదని ప్రజలు అసంతృప్తి తో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన కంచర్ల భూపాల్‌రెడ్డి

**నల్గొండ నవంబర్ 7 (మనం న్యూస్):** నల్గొండ మండలం చిన్న సూరారం పెద్ద సూరారం, చందనపల్లి, కాజీరామారం, రెడ్డి కారనీ, దండంపల్లి , దుప్పలపల్లి , జి చెన్నారం , తొరగల్ గ్రామాల్లో నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. అత్యధిక సంఖ్యలో మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. కంచర్ల భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి IT మంత్రిగా ఉండి కూడా IT హబ్‌ను తేలేకపోయాడని... కేవలం కమీషన్లను మాత్రం ఇంట్లోకి వరదాల తెచ్చుకున్నాడని అన్నారు నల్గొండ ప్రజలు తరిమికొడితే.. భువనగిరికి పారిపోయినోడు.. అక్కడా కమీషన్లు దండుకున్నారు.. అలా వచ్చిన దొంగ డబ్బుతో ఇక్కడి నాయకులను పశువులను కొన్న విధంగా కొంటున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకులను కొనగలవేమో గానీ ప్రజలకు నా మీద ఉన్న అభిమానాన్ని



కొనలేవని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో 1300 కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని ఇంకా 800 కోట్ల అభివృద్ధి పనులు చేయాలని.. లేకపోతే మిగిలిపోయిన నిధులను వాళ్ళ పొట్టలోకే పోతాయని.. అందరూ జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. బి ఆ ర్ ఏ స్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల కాలంలో అభివృద్ధి గురించి ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా కెసిఆర్గా రు సీఎం అయ్యాక ఊహించని అభివృద్ధి జరిగింది.. ఇది మేము అనడం కాదూ మీకే తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండి ఛైర్మన్ నాగరత్నం రాజు, సీనియర్ నాయకులు కటికం సత్తయ్య బకరం వెంకన్న, రాజరాం రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ జలేందర్ రెడ్డి, డా. సుహాస్ , చిన్న సూరారం మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి , మండల మహిళా అధ్యక్షురాలు విమలమ్మ , సర్పంచ్ నర్సింహ్మా, పెద్ద సూరారం సర్పంచ్ రమాదేవి, మాజీ ఎంపీపి భిక్షం, చందనపల్లి సర్పంచ్ మణెమ్మ , పలు గ్రామాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం..!

**- మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసినం..!**

**- మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలోనే మిర్యాలగూడను ముందు ఉంచుతాం..!**

**- బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు**





**మిర్యాలగూడ నవంబర్ 07 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన గులాబీ పార్టీ అధికారం చేపట్టి సీఎం కేసీఆర్ పాలనలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం తో పాటు పల్లెల్లో, పట్టణాల్లో సీసీ రోడ్లను వేసి ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్ గా నిలిచిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లేసి హ్యాట్రిక్ విజయం అందించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోనీ హౌసింగ్ బోర్డ్, విద్యానగర్, ఈదులగూడ ఇందిరమ్మ కాలనీ, ఇతర ఏరియాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫండ్స్‌తో పాటు నిధులతో మిర్యాలగూడ మున్సి పాలిటీని డెవలప్ చేసినట్లు చెప్పారు. పట్టణంలో అన్ని కాలనీలకు తాగునీరు, విద్యుత్ సదుపాయం ఇతర సదుపాయా లను కల్పించామన్నారు. కాగా ఇంది రమ్మ కాలనీతో పాటు ఇతర ఏరియాలకు ప్రచారంకి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుకు స్థాని క ప్రజలు, ఆయా వార్డుల ఇన్చార్జ్‌లు ఘనస్వాగతం పలికా రు. ఈ కార్యక్ర మంలో మున్సి పల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమో తు సిద్దార్థ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య భేటి

**-ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి గోదా శ్రీరాములు**



**యాదగిరిగుట్ట, నవంబర్ 7 (మనం న్యూస్)** రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ సిపిఐ పొత్తు కుదరడంతో యాదగిరిగుట్టలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నదని గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, ప్రజలు తీవ్ర అసంతృప్తి ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి పవనాలు తీస్తున్నాయని కాంగ్రెస్ పార్టీకి కమ్యూనిస్టులు తోడైతే మెజారిటీ ఎక్కువ వస్తుందని సిపిఐ నాయకత్వం తమ వెంట ఉండి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర సిపిఐ అధిష్టానం కాంగ్రెస్ పార్టీ మధ్యన కుదిరిన ఒప్పందం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నామని అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బబ్బూరి శ్రీధర్ గౌడ్ బండి జంగమ్మ కళ్లెం కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, బోలగాని సత్యనారాయణ, నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎనిమిది మండలాల కార్యదర్శులు,ప్రజానాట్యమండలి సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుకు ఘన స్వాగతం..!





**మిర్యాలగూడ నవంబర్ 07 (మనం న్యూస్):** మిర్యాలగూడ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాస్కరరావుకు 1500 మందితో కోలాట ప్రదర్శనలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఇందిరమ్మ కాలనీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి కేరాఫ్ గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమములో వార్డు అధ్యక్షుడు సుంకోజు మురళి చారీ, శ్రీనన్న సైన్యం, వార్డు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసర సరుకుల అందజేత



**వలిగొండ, నవంబర్ 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందినపాల్వంచ మల్లమ్మ, గంగాదారి బిక్షపతి, ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతుండగా ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మంగళవారం ఆమెకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె జంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోమటిరెడ్డి కరోనా సమయంలో ఎక్కడ దాక్కున్నావు

**నల్గొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి ప్రశ్న**



**నల్గొండ నవంబర్ 7 (మనం న్యూస్):** కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కరోనా సమయంలో ఎక్కడ దాక్కున్నావ్ అని నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఇక్కడ ప్రజలు రాకపోవడంతో జిల్లాలో 6 నియోజకవర్గాల నుంచి జనాలను తీసుకొచ్చి షో చేస్తున్నావ్ ఎవడికి తెలియదు. నల్గొండ ప్రజలు గెలిపిస్తే హైదరాబాద్ లో పడ్డావ్ తరిమికొడితే భువనగిరికి పారిపోయినవ్.. నాయకులను పశువులను కొన్నట్లు కొనేందుకు నల్గొండ వచ్చినవ్.నువ్వా .. మా నల్గొండను పాలిస్తా అనేందుకు సిగ్గుండాలి.నల్గొండలో మట్టి రోడ్లున్నప్పుడు మత్తులో బొర్లావ్.. సిమెంట్ రోడ్లొచ్చాక సిమెంట్ తినేందుకు వస్తున్నావ్.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకులను కొనగలవేమో గానీ ప్రజలకు కంచర్ల భూపాల్ రెడ్డి మీద ఉన్న అభిమానాన్ని కొనలేవు..

## శేపూరి రవీందర్‌ను బిఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించిన చిరుమర్తి



**చిట్యాల, నవంబర్ 07(మనం న్యూస్ ):** బిజెపి పార్టీకి రాజీనామా చేసిన ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జెడ్పిటిసి, చిట్యాల ఒకటో వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ ను నకిరేకల్ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి జిల్లా కమిటీ సభ్యులు పల్లపు బుద్ధుడు, ఇతర అనుచరులతో కలిసి రవీందర్ ను బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఎమ్మెల్యే చిరుమర్తి ఆహ్వానించారు.